

జోడుగుళ్లపాలెం వద్ద సముద్ర స్నానాలు చేస్తున్న భక్తులు

సముద్ర స్నానాలకు పోటెత్తిన భక్తులు

ఆరిలోవ: మహా శివరాత్రి పూజలు చేసిన భక్తులతో శనివారం సముద్ర తీరం పోటెత్తింది. శుక్రవారం మహాశివరాత్రి పూజలు చేసిన భక్తులు ఎక్కువమంది జాగారంతో గడిపారు. ప్రతి ఏడాది మాదరిగా శివరాత్రి స్నానాలు కోసం ఆర్‌కే బీచ్ నుంచి జోడుగుళ్లపాలెం, సీతకొండ బీచ్‌లు వరకు అధిక సంఖ్యలో భక్తులు సముద్ర స్నానాలు ఆచరించారు. అన్ని బీచ్‌లలో లక్షకు పైగా భక్తులు వచ్చి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. తెన్నేటి పార్కు, జోడుగుళ్లపాలెం నుంచి సీతకొండ వరకు తీరంలో భక్తులు సందడి నెలకొంది. ఆరిలోవ, ఆదర్శనగర్, రవీంద్రనగర్, డెయిరీఫారం, పెదగదిలి, చినగదిలి, హనుమంతవాక, విశాలాక్షినగర్, జోడుగుళ్లపాలెంతో పాటు సింహాచలం, అడవివరం, వేపగుంట, పెందుర్తి తదితర ప్రాంతాల నుంచి భక్తులు ఆటోలు, ద్విచక్రవాహనాలతో ఈ తీరాలకు చేరుకున్నారు. ఉదయం 7 గంటలు నుంచే ఇక్కడ స్నానాలకు వచ్చిన భక్తులతో ఆయాచోట్ల సందడిగా మారింది. తీరంలో స్నానాల చేసిన అనంతరం భక్తులు ఇక్కడ ఏడుగురు అమ్మవార్ల గుడి(కొత్తమ్మ వారు)లో పూజలు చేశారు. ఈ ఆలయం ఆవరణలో ఏకశిలతో తయారుచేసిన ఎత్తయిన శివలింగం, నంది విగ్రహాలకు పూజలు చేశారు. స్నానాలు చేస్తున్న సమయంలో భక్తులు సముద్రంలో లోపలకు దిగకుండా ఆరిలోవ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జాగ్రత చర్యలు చేపట్టారు. ప్రతి 10 మీటర్లు దూరంలో ఇద్దరేసి చొప్పున పోలీసులు విధులు నిర్వహించారు. గజ ఈతగాళ్లను, పడవల్లో కెరటాలకు కొంత దూరంలో నీటిలో సిద్ధంగా ఉంచారు. స్నానం చేయడానికి పెద్దలతో పాటు వెళ్లిన చిన్నారులు సరదాగా గడిపారు.



పిల్లలను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న నిర్వాహకులు

మహా శివరాత్రి పుణ్య స్నానాలు కోసం శనివారం జోడుగుళ్లపాలెం తీరానికి నగరంలో వివిధ ప్రాంతాలు నుంచి వేల మంది భక్తులు చేరుకున్నారు. ఇక్కడ తొమ్మిదో వార్డు కార్పొరేటర్ స్వాతి ఆధ్వర్యంలో పుణ్యస్నానాలు కోసం వెళ్లిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ పాల్గొని భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

ప్రసాదం పంపిణీ

స్నానాలకు వచ్చిన భక్తులకు కోసం పలువురు ప్రసాదం పంపిణీ చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ, పలు స్వచ్ఛంద సంస్థలు ఇక్కడ ప్రసాదం పంపిణీ కోసం వేర్వేరు చోట్ల టెంట్‌లు వేశారు. కొత్తమ్మవారి గుడి వద్ద ఆలయం నిర్వాహకులు భక్తులకు పులిహోరా పంపిణీ చేశారు.

తల్లిదండ్రులు చెంతకు పిల్లలు

మహా శివరాత్రి జాగారం అనంతరం శనివారం జోడుగుళ్లపాలెం వద్ద తీరంలో భారీగా భక్తులు తరలివచ్చారు. వేలమంది జనం గుంపులో కొందరు పిల్లలు తప్పిపోయారు. వారిని పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు వెతికి తీసుకొచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇందులో భాగంగా ఆరిలోవ, వెంకోజీపాలెం ప్రాంతాలకు చెందిన ఇద్దరు పిల్లలు వారి తల్లిదండ్రులు నుంచి తప్పిపోయారు. దీంతో కొత్తమ్మవార్ల గుడి నిర్వాహకులు వారిని వెతికి పట్టుకొన్నారు. పోలీసులకు విషయం చెప్పి ఆ ఇద్దర్ని వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

కిటకిటలాడిన అప్పుఘర్ తీరం

ఎంవీపీ కాలనీ: మహాశివరాత్రి పుణ్యస్నానాలకు తరలివచ్చిన భక్తులతో అప్పుఘర్ తీరం కిటకిటలాడింది.ఎంవీపీ కాలనీతో పాటు నగరంలోని అనేక ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో శనివారం తెల్లవారు జాము నుంచి అప్పుఘర్ తీరం భక్తులతో రద్దీగా మారింది. శివరాత్రి జాగారం నిర్వహించిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. పుణ్యస్నానాలు ఆరించిన భక్తులు అప్పుఘర్‌లోని శ్రీ సాగర లింగేశ్వరుడ్ని దర్శించుకున్నారు. దీంతో పాటు సెక్టార్-6లోని శ్రీ సిద్ధివినాయక పార్వతీ ముక్తీశ్వరాలయంలో కొలువుదీరిని నీలకంఠుణ్ని దర్శించుకొనేందుకు భక్తులు బారులుదీరారు. వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్, 17వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బీచ్‌లో చిన్నారుల సందడి



28వ వార్డులో ప్రసాదం పంపిణీ చేస్తున్న వార్డు కార్పొరేటర్ పల్లా అప్పలకొండ, వైఎస్సార్‌సీపీ నేత పల్లా దుర్గారావు

13 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు

మద్దిలపాలెం : డాక్టర్.వి.ఎస్.కృష్ణా కళాశాలలోని డాక్టర్.బి.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ సైన్స్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సెమిస్టర్ క్లాసులు, ప్రాక్టికల్ పరీక్షలను ఈనెల 13వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని అధ్యాయన కేంద్రం కో ఆర్డినేటర్ జి.రాజుకుమార్ తెలిపారు. దీనికి సంబంధించి వివరాలను విద్యార్థులకు పోస్టు ద్వారా పంపించామన్నారు. మరిన్ని వివరాలకు అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

రహదారి పనులకు శంకుస్థాపన



పదకొండో వార్డు రవీంద్రనగర్‌లో శంకుస్థాపన చేస్తున్న మేయర్ హరి వెంకటకుమారి

ఆరిలోవ: జీవీఎంసీ పదకొండో వార్డు పరిధి రవీంద్రనగర్ భాగంలో సీసీ రోడ్లు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. దీని కోసం మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, స్థానిక పెద్దలు, మహిళలతో కలసి శనివారం శంకుస్థాపన చేశారు. ఇక్కడ రూ.30 లక్షలు జీవీఎంసీ నిధులతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. పనులు తొందరగా జరిపించాలని వర్క్స్ ఏఈ వెంకటరావుకు ఆమె సూచించారు. 11వ వార్డులో అన్ని ప్రాంతాల్లోనూ రోడ్లు, కాలువలు, సామాజిక భవనాలు నిర్మాణంతో పాటు గెడ్డలు ఆధునికీకరణ, కల్యాణ మండపం నిర్మాణం తదితర అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. దీంతోపాటు నగరంలో అన్నీ వార్డుల్లోను అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గొలగాని శ్రీనివాస్, కె.మోహనరావు, పాలవలస శ్రీహరి, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విభాగం స్టేట్ కన్వీనర్ కట్టా మల్లేశ్వరరావు, స్థానిక పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

శివగణేష్ నగర్‌లో ఎంవీవీ పర్యటన



సహపంక్తి భోజనం చేస్తున్న ఎంవీవీ తదితరులు

ఎంవీపీకాలనీ: విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ శనివారం శివగణేష్ నగర్‌లో పర్యటించారు. గడపగడపకు వెళ్లి స్థానికంగా ఉన్న సమస్యలపై పలువురు గ్రామస్తులతో ముచ్చటించడంతో పాటు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా 19వ వార్డు శివగణేష్ నగర్‌లోని అమ్మాజీ, కుశరాజుల ఇంట్లో గ్రామ పెద్దలు, పార్టీ శ్రేణులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చీఫ్ వార్డెన్‌గా ఈశ్వర్ కుమార్ నియామకం



ఉత్తర్వులు స్వీకరిస్తున్న ఈశ్వర్ కుమార్

ఏయూక్యాంపస్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థుల హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల అసోసియేట్ డీన్‌గా ఏయూ ఫార్మసీ కళాశాల ఆచార్యులు కె.ఈశ్వర్ కుమార్ నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ నుంచి ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. అనంతరం కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ ఆశిక్‌కి డాక్టరేట్

ఏయూక్యాంపస్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇనుస్ట్రుమెంటేషన్‌విభాగం పరిశోధక విద్యార్థి మహమ్మద్ ఆశిక్‌కి ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు డాక్టర్ ఎం.రమేష్ పట్నాయక్, డాక్టర్ సి.ప్రవీణ్ బాబుల సంయుక్త పర్యవేక్షణలో గుండె పనితీరును పరీక్షించే సాంకేతిక పరికరాల నుంచి వచ్చే సిగ్నల్స్‌కి మెషీన్ లెర్నింగ్ సాంకేతికతను జోడించి కచ్చితమైన, వేగవంతమైన నిర్ధారణ సమాచారాన్నిఅందించే సాంకేతికతను అభివృద్ధి చేసిన విధానానికి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను మహ్మద్ ఆశిక్ స్వీకరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మాన చిన్నారావుకు...

ఎంవీపీకాలనీ: ఎంవీపీ కాలనీకి చెందిన ధర్మాన చిన్నారావుకు ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. ఏయూ ఇంజినీరింగ్ కెమిస్ట్రీ విభాగం ద్వారా యాంటీ బాక్టీరియల్ యాక్టివిటీపై చేసిన పరిశోధనలకుగాను ఏయూ చిన్నారావుకు ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి నుంచి చిన్నారావు శనివారం ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.

చెత్త తొలగింపు



చెత్త తొలగిస్తున్న సిబ్బంది

బీచ్‌రోడ్డు: జీవీఎంసీ 22వ వార్డులోని శివాజీపాలెం సవేరా ఫంక్షన్ హాల్ రోడ్డులో పేరుకుపోయిన చెత్తను జీవీఎంసీ సిబ్బంది శనివారం తొలగించారు. స్థానికులు పేరుకుపోయిన చెత్త కోసం పోలీసు హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఆయన తక్షణమే జీవీఎంసీ సిబ్బందితో మాట్లాడి చెత్తను దగ్గరుండి తొలగించారు.

రూ.4.2 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ హరివెంకట కుమారి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

బీచ్‌రోడ్డు: జీవీఎంసీలోని ప్రతి వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్టు నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. శనివారం జీవీఎంసీ 28వ వార్డులో రూ.4.2 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అన్ని వార్డులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రోడ్లు, కాలువలు, కల్వర్టులు, ఫుట్‌పాత్‌లు, వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీరు మొదలగు మౌలిక సదుపాయాలు కలిపించామన్నారు. నగరాభివృద్ధి కోసం జగనన్న ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఫ్యాకర్ లేఔట్ పార్కు, కమ్యూనిటీ హాలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, బీటీ రోడ్డు, ఫుట్‌పాత్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్ర మంలో వార్డు కార్పొరేటర్ పల్లా అప్పలకొండ, వార్డు వైఎస్సార్‌సీపీ ఇంచార్జి పల్లా దుర్గారావు, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలి



మాట్లాడుతున్న జీవీ

మద్దిలపాలెం : వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగరవేయడానికి పార్టీ కేడర్ క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేయాలని స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి.వెంకటేశ్వరరావు అన్నారు. జీవీఎంసీ 15వ వార్డులో ఆ పార్టీ ఇన్‌చార్జీ అప్పారి గిరిబాబు ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మొల్లి అప్పారావుతో కలిసి శనివారం పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలన్నారు. ప్రణాళిక బద్ధంగా క్షేత్రస్థాయిలో పనిచేసి ఎంవీవీ గెలుపునకు శ్రమించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పీలా వెంకట్, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

వీర్రాజుకు సత్కారం



వీర్రాజును సత్కరిస్తున్న ఎంపీ ఎంవీవీ, వైఎస్సార్ సీపీ నాయకులు

ఆరిలోవ: వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి వీర్రాజుకు దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. వీర్రాజును ఇటీవల వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయనను దళిత సంఘాలు సత్కరించాయి. జీవీఎంసీ పదమూడో వార్డు పరిధి శివాజీపాలెం-2లో అంబేడ్కర్ విగ్రహం ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ పాల్గొని వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి వీర్రాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గొలగాని శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మొల్లి అప్పారావు, కెల్ల సత్యనారాయణ, ఐక్య సంఘాల ప్రతినిధులు, ముడసర్లోవ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ఏయూ విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఏయూక్యాంపస్: ఆంధ్రవిశ్వవిద్యాలయం జియాలజీ విభాగం విద్యార్థులను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. ప్రాంగణ నియామకాలలో భాగంగా విభాగ విద్యార్థులు ఎస్.వి.పి భాగ్యశ్రీ, షేక్ అబిదలు జెడ బల్యూస్ సంస్థలో, ఆర్.స్వరూప ఏక్సెంచర్ సంస్థలో ఎంపికయ్యారు. విభాగ విద్యార్థి ఎస్.పవన్ యూపీఎస్సీ నిర్వహించిన పరీక్షలో జియో సైంటిస్ట్‌గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థులను వీసీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, జియాలజీ విభాగాధిపతి ఆచార్య కె.సత్యనారాయణ రెడ్డి, బీవోఎస్ చైర్మన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ పాఠశాలలో ఎన్‌సీఈఆర్‌టీ బృందం



ఇసుకతోట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో ఎన్‌సీఈఆర్‌టీ బృందం

మద్దిలపాలెం : న్యూఢిల్లీ నుంచి ఎన్‌సీఈఆర్‌టీ బృందం ఇసుకతోటలోని జీవీఎంపీ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం క్షేత్రస్థాయిలో పూర్వ ప్రాథమిక విద్యపై ఆరా తీశారు. దీనిలో భాగంగా జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల తల్లిదండ్రులతో, అంగన్‌వాడీ కేంద్రానికి సంబంధించిన తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. పిల్లలకు భద్రతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడంపై చర్చించారు. కేంద్రంలో వసతులు, సదుపాయాలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీఈఆర్‌టీ ప్రొఫెసర్ వి.వి.సింగ్, ఆధ్వర్యంలో 10 మంది సభ్యులతోపాటు, ఎస్ఐఈఎంఏటీ ప్రొఫెసర్ సుహాసిని, అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఏఎంఓ జి.లక్ష్మి, ఏసీడీపీవో శ్రీలత, సూపర్‌వైజర్ సెల్వియా, ఎంఈవో కె.ఎ.బాలామణి, హెచ్ఎం నాగామణి, సీఆర్‌పీ రాధా, భాగ్యలక్ష్మి, గణపతి, అంగన్‌వాడీ కార్యకర్త ఈర్ల దేవిలతోపాటు, డైట్ విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగన్ పాలన

బీచ్‌రోడ్డు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన నూతన ఒరవడిని సృష్టించిందని ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. 56వ రోజు పాదయాత్రను జీవీఎంసీ 28వ వార్డులో శనివారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వెలగపూడి నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. దోచుకోవడం తప్ప అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. తనకు ఒక అవకాశం ఇస్తే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రెడ్డి సారధ్యంలో మరింతగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పల్లా అప్పల కొండ, వార్డు ఇంచార్జి పల్లా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



ఎంవీవీకి స్వాగతం పలుకుతున్న మహిళలు

దుర్గాలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

దాబాగార్డెన్స్ : పూర్ణామార్కెట్ దరి వెలంపేటలో వెలసిన దుర్గాలమ్మ వార్షిక జాతర మహోత్సవాల్లో భాగంగా శనివారం జాతరను పురస్కరించుకుని ఆలయానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత అమ్మవారికి వైభవంగా నేత్రోత్సవం, తొలిపూజ నిర్వహించారు. వేకువ జాము నుంచే అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. భవానీ మాలలు వేసిన మాతలు కలశాలతో పసుపు కుంకుమ నీళ్లతో ఊరేగింపుగా ఆలయానికి విచ్చేసి అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అభిషేకించారు. అమ్మవారిని పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో అగ్నిగుండాలు తొక్కే కార్యక్రమం జరిపారు. సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న జాతర మహోత్సవాలు శనివారంతో ముగిసాయి.



దుర్గాలమ్మ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

16న మారువారం..

అమ్మవారి మారువారాన్ని పురస్కరించుకుని ఈ నెల 16న 108 రకాల వంటకాలతో అమ్మవారికి నివేదించిన అనంతరం భక్తులకు ప్రసాదంగా అందజేయనున్నారు. 17 మధ్యాహ్నం 12 గంటలకు ఆలయం వద్ద ఐదు వేల మంది భక్తులకు మహాన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న ఎంవీవీ



గౌరీ పరమేశ్వరులను దర్శించుకుంటున్న ఎంవీవీ తదితరులు

ఎంవీపీకాలనీ: 17వ వార్డు ఎంవీపీ కాలనీలో శ్రీ గౌరీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ గౌరీ హరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి కల్యాణ వేడుకల్లో భాగంగా ఉమా రామలింగేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్రకార్యదర్శి గేదెల నాగ రాజు, పీలా ప్రేమ్ మల్లికార్జున రావు, శంకరావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలి

కూర్మన్నపాలెం: కార్మికుల భవిష్యత్తు కోసం ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో 1122వ రోజు, శనివారం సంస్థకు చెందిన సింటర్‌ప్లాంట్ విభాగ కార్మికుల పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నా యకులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో కార్మికులు పట్టు వదలకుండా పోరాటాన్ని కొనసాగిస్తున్నారని, ఇది దేశ చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని అన్నారు. విశాఖ ఉక్కు ప్రభుత్వరంగంలోనే కొనసాగిస్తామని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టమైన ప్రకటన చేసేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.